అంజన్నను దర్శించుకుంటున్న మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కేసీఆర్‌తోనే దేవాలయాల అభివృద్ధి

- మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి
- కొండగట్టులో ప్రత్యేక పూజలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 3: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో 50 వేశాలు వేశారని రాష్ట్ర మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి స్వామివారిని దర్శింపజేసి తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ 16 సీట్లు గెలువాలని కొండగట్టు అంజన్నను మొక్కుకున్నట్లు చెప్పారు. కొండగట్టుకు రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం అంజన్న ఆలయానికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఈవో వెంకటేశ్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సాగర్‌రావు, హిమ్మత్‌రావుపేట మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, అర్చకులు తదితరులున్నారు.

భూ నిర్వాసిత రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

మెట్‌పల్లి రూరల్: రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

మేడిపల్లి/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 3: నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల వరకు 63వ నంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ హామీ ఇచ్చారు. శనివారం కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు స్మారకార్థం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో నియోజకవర్గంలోని భూ నిర్వాసితులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ గోడును వెలిబుచ్చారు. భూ నిర్వాసితుల్లో అందరూ సన్న, చిన్నకారు రైతులమే ఉన్నామని తెలిపారు. ఉన్న భూమి కోల్పోతే తమ బతుకులు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జీవన్‌రెడ్డి, వివేక్ మాట్లాడుతూ, గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రతిపాదనను రద్దు చేసి, బైపాస్ రహదారిని ఎందుకు చేపడుతున్నారని ఎన్‌హెచ్ఏఐ మంచిర్యాల పీడీ అజయ్‌మణికుమార్‌ను ప్రశ్నించారు. గ్రామాలకు దూరంగా చేపట్టాల్సిన బైపాస్ రహదారిని సమీపంగా నిర్మించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల పక్షాన ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రితో పాటు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చైర్మన్‌కు సమస్యను విన్నవించి అలైన్‌మెంట్ మార్చేలా కృషి చేస్తామన్నారు. సబ్ రిజిస్ట్రార్ రికార్డుల్లోని విలువ కాకుండా బహిరంగ మార్కెట్ ధర ఆధారంగా రైతులకు పరిహారం చెల్లించేలా ప్రయత్నిస్తామని భరోసానిచ్చారు. కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మాదాపూర్‌లో గుడ్ మార్నింగ్ కోరుట్ల

కోరుట్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఫిబ్రవరి 3: సమస్యల పరిష్కారానికే గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని మాదాపూర్ కాలనీలో ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలను ఆత్మీయంగా పలుకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లోని మురుగుకాల్వలు, సీసీ రోడ్లు పరిశీలించిన ఎమ్మెల్యే దెబ్బతిన్న వాటి స్థానంలో మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

హెచ్ఎంలు, ఎంఈవోలతో సమావేశం

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నూతన ఆవిష్కరణలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుల వినతి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 3: మెట్‌పల్లి మర్కజి ఇంతెజామీ కమిటీ మిల్లత్-ఏ- ఇస్లామియా అధ్యక్షుడు కుత్బొద్దీన్ పాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్లను కలిసి పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఇక్కడ మైనార్టీ నాయకులు షేక్ సాదక్, సాజిద్, జావిద్, నయీం, అజార్, అప్రోజ్, రవూఫ్, అలీం, యూసుఫ్, తౌఫిక్, వాజిద్, మసూద్ అలీ, మజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూలో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను శనివారం ప్రభుత్వ కార్యాలయాల సైన్‌బోర్డులపై ఉర్దూలోనూ రాయించాలని అంజుమన్ ఇషాత్-ఏ-ఉర్దూ కమిటీ అధ్యక్షుడు అజీజ్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అమలు జరిగేలా చూస్తానని సంజయ్ హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బారి, హసన్‌ఖాన్, ఇబ్రహీం, కుత్బొద్దీన్, మిర్జా ఫారూఖ్, అలీ బేగ్, అబ్దుల్ రవూఫ్, వహీద్, అలీ బేగ్, అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని ఏబీవీపీ వినతి

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు వినతి పత్రం అందజేశారు. డిగ్రీ కళాశాలలో సమస్యలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టిన భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అందులోకి డిగ్రీ కళాశాలను మార్చాలని ఏబీవీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పట్టణ కార్యదర్శి కాసిపాక అరవింద్, మణిదీప్, మనోజ్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తుల రద్దీ

అంజన్న ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ

కొడిమ్యాల(మల్యాల), ఫిబ్రవరి 3: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

ధర్మపురి, ఫిబ్రవరి 3: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అన్నదానం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

జనవిజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్

జగిత్యాల, ఫిబ్రవరి 3: జన విజ్ఞాన వేదిక జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టుకు విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మోడల్ స్కూల్ మల్లాపూర్ విద్యార్థులు మొదటి స్థానంలో, తెలుగు మీడియం విభాగంలో ఉన్నత పాఠశాల టీఆర్‌నగర్ జగిత్యాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈనెల 9, 10, 11 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల్లో పాల్గొననున్నారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు. ప్రశ్నాపత్రాన్ని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద నరేశ్ ఆవిష్కరించారు. జేవీవీ జిల్లా నాయకులు తులసి ఆగమయ్య, బాస రాములు, ఆడువాల రవి, గుంటుక సురేశ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3: చెకుముకి టాలెంట్ పరీక్షలు జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించగా, ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు నికేత్, హర్షిణి, వైష్ణవి జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలువగా వారికి ప్రశంసాపత్రాన్ని అందించినట్లు జిల్లా కో-ఆర్డినేటర్ తులసి ఆగమయ్య తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబును కలిసిన నేతలు

రమేశ్‌బాబును సన్మానిస్తున్న ఎంపీపీ, బాపురెడ్డి, నాయకులు

కథలాపూర్, ఫిబ్రవరి 3: వేములవాడ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబును మండల నేతలు శనివారం కలిశారు. పట్టణంలో సంగీత నిలయంలో రమేశ్‌బాబును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, నాయకులు గుండారపు గంగాధర్, కొండ ఆంజనేయులు, కల్లెడ శంకర్, బద్దం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అంచనా రూపొందించాలి

అధికారులతో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 3: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులతో పాటు, మూడు కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు అంచనా వ్యయం రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

ఆదివాసీల పూజలు

రాయికల్, ఫిబ్రవరి 3: ఆదివాసీ గ్రామమైన జగన్నాథ్‌లో జంగూబాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలస్నానానికి బోర్నపెల్లి గోదావరి, జగన్నాథ్‌పూర్ పెద్దవాగు వద్దకు వన దేవతను తీసుకువెళ్లారు. వన దేవతకు జలస్నా నం చేయించి వన భోజనాలు చేసి తిరిగి గ్రామానికి చేరుకున్నారు.

టాస్ జిల్లా సమన్వయకర్తగా చెట్‌పెల్లి స్వప్న

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 3: తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ హైదరాబాద్ జిల్లా సమన్వయకర్తగా చెట్‌పెల్లి స్వప్న నియమితులయ్యారు. జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయోలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న స్వప్నను జగిత్యాల సమన్వయకర్తగా ఉస్మానియ యూనివర్సిటీ ప్రొఫెసర్, జోనల్ కో ఆర్డినేటర్ విఠల్ నియమిస్తూ శనివారం ఉత్తర్వులు అందజేశారు. చెట్‌పెల్లి స్వప్న నియామకంపై గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, విభాగాధిపతులు జ్యోతి, మజ్రత్ బుతోల్, సమతతో పాటు కొక్కుల రాజేశ్, సుధాకర్, మనోహర్, శశి, శ్రీరాం, విజ్ఞాన్, సుమంత్ అభినందించారు.

ఆత్మీయ సన్మానం

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: యూసుఫ్‌నగర్ గ్రామంలో పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడంతో గ్రామస్తులు శనివారం ఆత్మీయంగా సన్మానించారు. ప్ర త్యేక అధికారి గంగుల నరేశ్ బాధ్యతలు స్వీకరించగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తు క్కారాంగౌడ్, ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గానికి సన్మానం

మేడిపల్లి, ఫిబ్రవరి 3: కట్లకుంట గ్రామ మాజీ పంచాయతీ పాలక వర్గాన్ని శనివారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

కొడిమ్యాల, ఫిబ్రవరి 3: శ్రీరాములపల్లి, మద్దుట్ల గ్రామాల్లో శనివారం కోరుట్ల పీవీ నర్సింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కోరుట్ల పశు వైద్యశాల విద్యార్థులు వైద్య పరీక్షలు చేసి రైతులకు పశు పోషణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పల్లె ప్రసాద్, రాజ్‌కుమార్, సాగర్, పరుశరాములు, సురేశ్, శ్రీనివాస్, అధ్యాపకులు సుష్మ, విశాల్,రాజు, మనోహర్‌రెడ్డి, ఇసాక్ పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డీఈవోకు వినతి



డీఈవోకు వినతి పత్రం అందిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 3: స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకాని 181మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డిని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావు, తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాద్‌రావు వేర్వేరుగా తన కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందించారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 3: పొలాస గ్రామంలోని పౌలస్తేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ కొండల్ రావు అన్న వేణుగోపాల్ రావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం కొండగట్టులోని బృందావన్ రిసార్ట్స్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రంగు రాజయ్య, పేర్ల మహేశ్ పాల్గొన్నారు.

ఆలయానికి వీల్‌చైర్ అందజేత

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 3: పొలాస లోని సహస్ర లింగాల దేవాలయానికి జగిత్యాలకు చెందిన ఉప్పలంచి రాంచందర్, సరస్వతి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని శేషవస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ నలువాల గంగాధర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో 'గావ్ చలో బస్తీ చలో'

సారంగాపూర్, ఫిబ్రవరి 3: గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండల ప్రవాసీ కార్యకర్తల సమావేశాన్ని లక్ష్మీదేవిపల్లిలో శనివారం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి హాజరై కేంద్ర పథకాలను వివరించారు. సమావేశంలో మండలాధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: గుంలాపూర్ గ్రామశివారులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సీఐ ప్రవీణ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మారుతీనగర్, ఫిబ్రవరి 3: టీఎన్జీవో మెట్‌పల్లి యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024వ సంవత్సర క్యాలెండర్‌ను శనివారం నీటి పారుదల శాఖ కార్యాలయ ఆవరణలో ఈఈ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండీ మహమూద్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, డీఏవో విజయేందర్, ఆయా శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

జగిత్యాల, ఫిబ్రవరి 3: జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోరుకంటి శ్రీనివాస్, శ్రీగాధ దేవదాసు, వెన్న మహేశ్, పోలోజు గణేశ్, అక్కపెల్లి గంగాధర్, మడుపు సురేందర్, కోరుకుంటి జలంధర్, నాగసముద్రపు శివకుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: మోహన్‌రావుపేట గ్రామంలోని రెయిన్‌బో పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు శనివారం నిర్వహించారు. కోరుట్ల పట్టణానికి దేవి కంటి దవాఖాన వైద్యుడు మాధవ్ ఆధ్వర్యంలో మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు, గ్రామస్తులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేశారు. ఇక్కడ పాఠశాల నిర్వాహకులు హెరాల్డ్, సుహాసిని, మా ర్గదర్శి సేవా సమితి అధ్యక్షుడు లవంగసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME

★I, NAREDDY SUVARNA, D/o. Ram Reddy, R/o. 2-10-1090, Jyothi Nagar, Karimnagar, TS. Changed My Name as MUDUGANTI SUVARNA REDDY, W/o. Manohar Reddy.
NT-319691

★I, ENUKONDA SRINIVASA REDDY, S/o. Venkata Reddy, R/o. 1-4/1, Mallapur, Thimmapur, Karimnagar, TS. Changed My Name as ENUKONDA SRINIVAS REDDY, S/o. Venkata Reddy.
NT-319691

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కొండగట్టు అంజన్న ఏఈవో బదిలీ

నూతన ఏఈవోగా వైర్యాగ్యం ఆంజనేయులు

కొడిమ్యాల(మల్యాల), ఫిబ్రవరి 3: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో బుద్ధి శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కొమురవెల్లి దేవాలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న వైరాగ్యం ఆంజనేయులును కొండగట్టు ఏఈవోగా బదిలీ చేశారు.

ఎస్సారెస్పీ నుంచి వరద కాలువకు నీటి నిలిపివేత

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 3: నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోచంపాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ వరద కాలువకు వస్తున్న నీటిని శనివారం సాయంత్రం నిలిపివేసినట్లు నీటి ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు. ఇందిరమ్మ కాలువలోని నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి

మల్లాపూర్, ఫిబ్రవరి 3: కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా సిరిపూర్ గ్రామానికి చెందిన దామెర శేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సం బంధిత నియామక ఉత్వర్వులను కిసాల్‌సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి శనివారం జారీ చేశారు.

మక్కజొన్నలో ఎండు తెగుళ్లు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మక్కజొన్నలో ఎండు తెగుళ్లు సోకుతుందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో దీపిక అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మక్కజొన్న పంటలను ఆమె పరిశీలించారు. ఏఈవో నరేశ్, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రాజారెడ్డి, పాల్గొన్నారు.

అధికారి తీరుపై ఆర్డీవో విచారణ

రాయికల్, ఫిబ్రవరి 3: అల్లీపూర్ గ్రామంలో గత రబీ సీజన్లో జరిగిన ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై జనవరిలో ఐకేపీ అడిషనల్ పీడీ సుధీర్ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. కాగా విచారణ సమయంలో ఐకేపీ ఏపీడీ సుధీర్, రైతులతో దురుసుగా ప్రవర్తించారని ఆయనపై రైతులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి విచారణ చేపట్టారు. తహసీల్దార్ ఖయ్యూం, విజిలెన్స్ అధికారులు, అంబుడ్స్‌మన్ కృష్ణారెడ్డి, చిన్నయ్య, అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, డీపీఎం మల్లేశం, ఏపీఎం శ్రీనివాస్ చక్రవర్తి, రైతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

కోరుట్ల, ఫిబ్రవరి 3: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరుట్ల రవాణాశాఖ అధికారి రంజిత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ డిపో ఆవరణ, రవాణా శాఖ యూనిట్ కార్యాలయం ఆవరణలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ఎంవీఐ ఖాసీం, డైవర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

రాయికల్, ఫిబ్రవరి 3: జగిత్యాలలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీల్లో భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్ట వికాస్ ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించాడు. మండల స్థాయిలో వాసాల మణిదీప్, మనోస్మిత ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు రమణి, సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులు దాసరి రామస్వామి తెలిపారు. అలాగే ఈ నెల 10న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి కట్ట వికాస్ పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

పోపా